



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 21, జూలై, 2025






# వీరు బాగా రిచ్ అంటా !!!

- సి ఆర్ కాలనీ పేదలు... కమిటీ కంటపడలేదా?
- తుది జాబితాను మార్చారంటున్న కాంగ్రెస్ నేతలు
- అర్హులకు అన్యాయం చేసిందెవరు?

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** ఈ ఫోటోలో కనబడుతున్న వీరు బాగా రిచ్ అంట!... అవును మీరు చదివింది నిజమే! మండల కేంద్రంలో ఉన్న సి ఆర్ కాలనీ వాసులు చాలా రిచ్ అని ఇందిరమ్మ కమిటీలు చెపుతున్నాయి... ఇందుకు నిదర్శనం ఆ కాలనీలో ఒక్క ఇల్లు కూడా మంజూరు కాకపోవడమే అయితే అసలు విషయానికొస్తే మండలం కేంద్రంలో ఉంటూ కూడా పక్కా ఇండ్లు లేని నిరుపేదలు ఎవరైనా ఉన్నారంటే వాళ్లు చాలావరకు సి ఆర్ కాలనీ వాసులేనని చెప్పొచ్చు ! కానీ అధికార పార్టీ నాయకులకు ఇందిరమ్మ ఇండ్ల వాళ్లకి ఇవ్వడానికి మనసు రాలేదేమో లేక వాళ్ళు బాగా రిచ్ అని తేల్చారేమోకానీ వారిని పూర్తిగా విస్మరించారు. సి ఆర్ కాలనీలో ఉన్న దళితులు దినసరి కూలీలుగా, పారిశుద్ధ్య కార్మికులుగా జీవనం గడిపే వారే..

2లో



# కమ్యూనిజం అజరామరం

- మరో వందేళ్లయినా ప్రజలతోనే
- సమసమాజ స్థాపనే ధ్యేయం
- ఆస్థాను సారంగా పొంగి తే పొయ్యిపాలే
- స్థానిక సమరంలో అవసరమైతే ఒంటరి పోరు
- కొత్తగూడెం కేంద్రంగా సిపిఐ శతజయంతి వేడుక
- ప్రపంచ దేశాల నుండి తరలిరానున్న కమ్యూనిస్టు యోధులు
- అంతా ప్రజలతో మమేకమై పనిచేద్దాం
- కూనంనేని సాంబశివరావు





**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** కమ్యూనిజం అజరామరం అని, మనిషి మనుగడ ఉన్నంత వరకు కమ్యూనిస్టులు ఉంటారని, ఈ వందేళ్ల పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ అనేక పోరాటాలు, త్యాగాలు చేసిందని, రాబోయే వందేళ్ల కూడా అనునిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటామని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం చుంచుపల్లి మండల 8వ మహాసభ ఎన్ కె నగర్ లోని కమ్మ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. సభా ప్రాంగణం సిపిఐ జెండాలతో ఎరుపెక్కగా, మహాసభ ప్రారంభ సూచికగా అరుణపతాకాన్ని కూనంనేని ఆవిష్కరించారు.

2లో

## ఆశావహులకు స్థానిక ఎన్నికల
# రిజర్వేషన్ల టెన్షన్



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** సర్పంచ్, ఎంపీటీసీల పదవి కాలం ముగిసిన తర్వాత నుంచి స్థానిక సంస్థలో పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్న నాయకులకు రిజర్వేషన్ టెన్షన్ పట్టుకుంది. అయితే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై స్పష్టత లేకపోవడంతో పోటీ చేయాలనుకున్న నాయకుల్లో నిరాశ నిశ్రుహాలు నెలకొన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30లోపు నిర్వహించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుతో పోటీ చేయాలనుకుంటున్న నాయకుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది.

2లో



## డ్రంకన్ అండ్ డ్రైవ్‌పై
# ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

44 కేసులు నమోదు



**ఖమ్మం సూర్య క్రైమ్ న్యూస్ :** ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి డ్రంకన్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 44 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 6 కార్లు, 2 ఆటోలు, 36 ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రెండు నెంబర్ ప్లేట్ లేని బైక్స్, రెండు సైలెన్సర్ మార్చిన బైక్స్ సీజ్ చేయడం జరిగిందని అన్నారు. కావున వాహనాలు నడిపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా, బుల్లెట్ బైక్స్ కి సైలెన్సర్ మార్చి అధికశబ్దంతో నడపరాదని సూచించారు.

# వీరు బాగా రిచ్ అంటా.. !

మొదటి పేజీ తరువాయి



ఈ ఒక్క అంశాన్ని పరిశీలిస్తే చాలు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఇందిరమ్మ కమిటీల సభ్యులు నిరుపేదలకు ఎంతటి అన్యాయం చేశారో ఇట్టే అర్థమవుతుంది. నిజంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ఉంటే సి ఆర్ కాలనీలో ఉన్న కుటుంబాల్లో సగం మందికి ఇందిరమ్మ ఇండ్లు రావాలి కానీ అందుకు విరుద్ధంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరిగిందనే ప్రచారం బలంగా సాగుతోంది కొందరు ఛోటా నాయకులు ఎమ్మెల్యే చుట్టూ చేరి అసలైన పేదలను విస్మరిస్తూ వారికి అనువైన వారిని ఎంచుకొని ఒక్కో కుటుంబాల్లో రెండేసి మూడేసి ఇండ్లు కట్టబెట్టారని ఆరోపణ బలంగా వినిపిస్తున్నాయి... నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాహాటంగానే మాట్లాడుతున్నారు.ఇక ఈ విషయమై అధికారులకు తెలిసినప్పటికీ అధికార పార్టీని ప్రశ్నిస్తే ఎక్కడ తమ ఉద్యోగాలకు ముంపు వాటిల్లుతుందోనని వెనకడుగు వేస్తున్నట్లు వినికిడి. సామాన్య ప్రజలు కాంగ్రెస్ పార్టీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుయాయులకే ఇండ్లు కట్టబెట్టేటప్పుడు దరఖాస్తులంటూ పేదలను మభ్యపెట్టడం ఎందుకని మండిపడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చర్ల మండలంలో కేవలం ఛోటా నాయకుల జేబులు నింపడం కోసమే చేపట్టినట్లు ఉందని వాపోతున్నారు.

### తుది జాబితాను మార్చారా?

ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారుల పేర్లతో తయారైన తుది జాబితాను కొందరు నాయకులు నియోజకవర్గ ఎమ్మెల్యే వద్దకు తీసుకువెళ్లి ఆయనకు మాయ మాటలు చెప్పి అర్హులైన పేదల పేర్లను తొలగించి తమకు నచ్చిన, డబ్బులు ఇచ్చిన వారి పేర్లను చేర్చారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయం కాంగ్రెస్ మండలాధ్యక్షుడితో పాటు పాత కాంగ్రెస్ నాయకులకు కూడా తెలియదని.....కొత్త నాయకులే చక్రం తిప్పారని వినికిడి.పక్కా ఇల్లు లేక చిన్న చిన్న గుడిసెల్లో నివాసముంటున్న దినసరి కూలీలు, పారిశుధ్య కార్మికులకు కూడా ఇందిరమ్మ ఇండ్లు రాకపోవడం దుర్మార్గమని కాంగ్రెస్ నేతలే ఆగ్రహం వ్యక్తం చేస్తుండడం గమనార్హం.అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నందున ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో జరిగిన అవకతవకల వల్ల కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురు దెబ్బ తగులుతుందనే చెప్పవచ్చు.ఇప్పటికే కొందరు నాయకుల తీరును ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలే వ్యతిరేకిస్తున్నారని తెలుస్తోంది.ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే ఈ వ్యవహారంపై దృష్టి సారించి మాయమాటలు చెప్పి పబ్బం గడుపుకునే వారిని పక్కనబెట్టి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కమ్యూనిజం అజరామరం



మొదటి పేజీ తరువాయి

సిహెచ్ మాధవరావు, పి రామచందర్, ఐదావత్ సుగుణ, తోట రాజు, పొలమూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడారు. పేదలు, కార్మికులు, కర్షకుల కోసం పుట్టిన పార్టీ సిపిఐ అని, అధికారం ఉన్నా లేకున్నా సమసమాజ స్థాపనే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పూటకో పార్టీ మారి రోజుకో కండువా కప్పుకోవడం గొప్పేంకాదని, నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ప్రజలకు మేలు చేసేందుకు పనిచేసే వారే నిజమైన నాయకులన్నారు. ఇప్పుడున్న కొన్ని రాజకీయ పార్టీలు బూర్జువా పోకడలతో అటువారు ఇటువారు అటు మారుతూ అధికారం కోసం వెంపర్లాడుతున్నారని ఏద్దేవా చేశారు. మేమే గెలిపించామంటూ కొందరు గొప్పలు పోతున్నారని, కానీ కమ్యూనిస్టులే లేకుంటే మీ పరిస్థితి ఏంటో వారే అర్థం చేసుకుంటే మంచిదన్నారు. తెప్పదాటిన తర్వాత దాన్ని తగులబెట్టే గుణం ఉన్న వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఇష్టాను సారంగా పొంగి తే పొయ్యిపాలు కాక తప్పదన్నారు. ఇదే పరిస్థితి బిఆర్ఎస్ పార్టీకి పట్టిందని గుర్తు చేశారు. ప్రపంచం వ్యాప్తంగా 260 కోట్ల మంది ప్రజలు కమ్యూనిస్టుల పాలనలో ఉన్నారని, ప్రపంచ దేశాల్లో కమ్యూనిస్టు పార్టీయే అతి పెద్ద పార్టీ అని చెప్పారు. ఈ నెల 9న మోడి పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్త బంద్కు పిలుపునిస్తే 30 కోట్ల మంది రోడ్లమీదికి వచ్చారన్నారు. ఓట్ల కోసం డబ్బులు వెదజల్లుతూ ప్రజాస్వామ్యాన్ని నవ్వుల పాలు చేస్తున్నానరని, దామాషా పద్ధతిలో ఓట్లను లెక్కిస్తే ఎవ్వరి సత్తా ఏంటో తేలిపోతుందన్నారు. 1964వ సం. వరకు కమ్యూనిస్టులంతా కలిసే ఉన్నారని, ఆ తర్వాతే చీలికలువచ్చాయని, ఇకనైనా అంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యం మనదే అన్నారు. కేంద్రంలోని బిజేపి సర్కార్ ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపుతున్నారని, 2026మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టుల లేకండా చేస్తామని చెప్పుకుంటూ హతమారుస్తున్నారని, మనిషిని చంపే హక్కు మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. శాంతిచర్చలకు సిద్ధమే అంటూ మావోయిస్టులు పలుమార్లు లేఖలు విడుదల చేసినప్పటికీ దానిని ప్రక్కకు నెట్టేసి అధికారం ఉందికదా అని నరహత్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా శాంతిచర్చలకు ఆహ్వానించి సామరస్య పూర్వక వాతావరణాన్ని తీసుకురావాలని కోరారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం రాదని, దీనిని కూడా సిపిఐ మావోయిస్టు పార్టీ దృష్టిలో



పెట్టుకోవాలని సూచించారు. త్వరలో స్థానిక సమరం జరగనుంది. కొందరు అంతా తామే అంటూ ఎక్కువగా ఊహించుకుంటున్నారన్నారు. అయినప్పటికీ మంచి వాతావరణంలో ఎన్నికలు జరగాలని కమ్యూనిస్టులుగా కోరుకుంటున్నామని, ఆనాటి పరిస్థితులను బట్టి ఒంటరి పోరు చేసేందుకైనా సిపిఐ వెనుకాడదని చెప్పారు. గ్రామగ్రామా పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

### ఖమ్మం కేంద్రంగా శతజయంతి వేడుక

సిపిఐ శతజయంతి వేడుక 2026 డిసెంబర్ 26న ఖమ్మం కేంద్రంగా కనీవినీ ఎరుగని రీతిలో జరగబోతోందని, కమ్యూనిస్టుల సత్తా ఏంటో కారుకూతలు కూసేవారికి చూపిస్తామన్నారు. ఈ వేడుకకు ప్రపంచ దేశాల వ్యాప్తంగా కమ్యూనిస్టు యోధులు తరలిరానున్నట్లు కూనంనేని తెలిపారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ స్థానిక సంస్థల సమరానికి అంతా సిద్ధంగా ఉండాలన్నారు. సిపిఐ చరిత్రను ప్రజల్లోనికి తీసుకెళదామని, మనుష్యులంతా ఒక్కటే అని, అంతరాలు లేని సమాజమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని ప్రజలకు చాటి చెబుదామన్నారు. పోరాటాలతో ఎరుపెక్కిన ఈ నెలలో సరికొత్త ఉత్సాహంతో ఎర్రజెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న మోడీ సర్కారు నమ్మె ద్వారా బుద్ధి చెప్పామని, ప్రజా క్షేత్రంలో తప్పుడు విధానాలు అనుసరించే వారికి సరైన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. మావోయిస్టులపై పారా మిలటరీ బలగాను మోహరించి నరహత్యలు చేయడం కాదని, మీకు చేతనైతే దేశంలో పేదరికం, అసమానతలు, అంతరాలు తొలగించాలని, అందరికీ అవసరమైన విద్యా, వైద్యం, మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇవేమీ చేతకాక విలువైన ఖనిజ సంపదను కారుచౌకగా కార్పోరేట్ల చేతుల్లో పెట్టేందుకు కుట్రలు చేస్తూ భరతమాత పేరు చెప్పుకుంటూ దేశానికి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళీ, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, గనగల్ల వీరస్వామి, వై.ఉదయ్ భాస్కర్, గెద్దాడు నగేష్, కంచర్ల జమలయ్య, బోనోత్ గోవింద్, బరిగల సంపూర్ణ, రమణమూర్తి, శ్రీశైలం, యాంద్ర మహేష్, ఎస్ నాగేశ్వరరావు, గుత్తుల సత్యనారాయణ, జకర్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశావహులకు స్థానిక ఎన్నికల రిజర్వేషన్ల టెన్షన్

మొదటి పేజీ తరువాయి

ఎప్పుడైతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు వెలువడించిందో, అప్పటినుంచి తమ గ్రామానికి ఎంపీటీసీ, సర్పంచ్ లక రిజర్వేషన్ల కేటాయిస్తారో లేదో అనే సందేహాల మధ్య గ్రామస్థాయి నాయకుల్లో టెన్షన్ నెలకొంది. నిర్ణయం తీసుకోనందున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి బీసీలకు ఆర్డినెన్స్ ద్వారా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని యోచిస్తున్నది. ఇందులో భాగంగా గవర్నర్ ఆమోదం కొరకు పంపిన ఆర్డినెన్స్ ముసాయిదా 3 రోజులు కావస్తున్న తేలేక పోవడంతో రిజర్వేషన్ల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం బీసీల కొరకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థ ఎన్నికల్లో అమలు పరచాలని గట్టి పట్టుదలతో ఉన్నందున, బిసి కులాలకు చెందిన ఆశవాహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ముందు సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తారా లేదంటే ఎంపీటీసీ ఎన్నికలతో ప్రభుత్వం ముందుకు వెళు ్తుందో తెలియని సందిగ్ధం నెలకొన్నది. ఈ తరుణంలో ఎక్కువమంది ఆశావాహులు సర్పంచ్ గా పోటీ చేయడానికి మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. ఎంపీటీసీ ఎటువంటి నిధులు లేనందున ఎంపీటీసీ పదవి అలంకారప్రాయమనే అభిప్రాయం నాయకులో నేలకొన్నది. అదే సర్పంచ్ గా విజయం సాధిస్తే నిధులతోపాటు ఆ గ్రామంలో అభివృద్ధి, ఫేరు హోదా రెండు ఉంటాయి కావున సర్పంచ్ పదవి కోసం అత్యధికులు పోటీలు నిలబడి ఆస్కారం ఉంది. ఎంపీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తులపైన నిర్వహిస్తారు. ఈ లెక్కన అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజెపి పార్టీలకు ఎంపీటీసీ అభ్యర్థులకు కొరత త్రీవంగా ఎదుర్కొనే ఆలోచనలు కనిపిస్తున్నాయి.

# గ్రామీణ యువత చదువుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

**విద్య ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు**

**ఉచిత వైద్య శిబిర ప్రారంభోత్సవంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**

**నల్లబండబోడు గ్రామంలో ఉచిత వైద్య సేవలందించిన వైద్యులు**





**జూలూరు పాడు, సూర్య(మేజర్ న్యూస్)** – మండలం లోని నల్లబండబోడు గ్రామంలో ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని ప్రముఖ వైద్యులు గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ హాజరయ్యారు. వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్పి, డిఎస్పి లకు గ్రామస్తులు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. వైద్య శిబిరాన్ని ఎస్పీ రోహిత్ రాజ్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కొత్తగూడెం పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇరుకు బాబురావు, డాక్టర్ రాజశేఖర్ అయ్యప్ప, డాక్టర్ స్రవంతి లు గ్రామ ప్రజలకు వైద్యం అందించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులను పంపిణి చేసారు. కాకర్ల సంతాన వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్, ఫార్మా డిస్ట్రిబ్యూటర్ ఢిల్లీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా మందులను అందించారు.వైద్య శిబిరంలో ప్రజలకు అందిస్తున్న సేవలను ఎస్పీ రోహిత్ రాజు,డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పరిశీలించారు.అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఎస్పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, నల్లబండబోడు గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామ ప్రజలు తమ ఆరోగ్యంపై వైద్యులు తెలిపే జాగ్రత్తలను పాటించాలని సూచించారు. గ్రామీణ యువత ఉన్నత చదువులకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని, ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొంది సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా సోదర భావంతో మెలగాలని సూచించారు.ఏదైనా సమస్య తలెత్తితే గ్రామ స్థాయిలోనే పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఎస్పి రోహిత్ రాజ్ సూచించారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎస్సై బాధావత్ రవి, వైద్యులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరరావు దశదినకర్మలకు హాజరైన సిపిఐ నాయకులు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని మిట్టగూడెం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు మందడపు వెంకటేశ్వరరావు గత కొద్ది రోజులు క్రితం అరోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం ఆయన దశదినకర్మలకు సిపిఐ నాయకులు హాజరై వారి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పినపాక నియోజకవర్గం ఇంచార్జ్, సైరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, సహాయ కార్యదర్శులు కొండపర్తి ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులునచ్చిన అక్కినపల్లి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతికలే ముస్లిం పండుగలు

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్, బక్రీద్, మొహర్రం, పండుగలు మతసామరస్యానికి ప్రతికలు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో గత పది రోజులుగా నిర్వహించిన ముస్లింల పండుగ కొడిపీరీల మహోత్సవం ముగింపు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. పాత పాల్వంచ జండాలబజార్ సెంటర్లో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని ప్రతి ఒక్కరూ పరోపకారంతో తోటి వారికి సహాయపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కొడిపీరీల ఉత్సవాల నిర్వాహకులు బాబుమీయ, అజ్మత్ అలీ, యాకుబ్ అలీ, గుమ్మ వలి, జాకీర్, హఫీజ్, రహమత్ అలీ, యాసిన్ పాషా, మౌలాలి, పిల్లల ఆదినారాయణ, యాదయ్య, జానీ, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత బాబురావుకు శ్రద్ధాంజలి ఘటించిన మడత వెంకట్ గౌడ్



ఇల్లందుటౌన్, సూర్య(మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు వృద్ధాప్యరీత్యా శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ 19వ వార్డు ఎల్బీఎస్ నగర్లోని వారి నివాసానికి చేరుకొని పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. బాబురావు అన్నతో నాకు పార్టీపరంగా, వ్యక్తిగతంగానూ మంచి సాన్నిహిత్యం ఉందని నాకు వెన్నుదన్నుగా నిలిచారని కాంగ్రెస్ పార్టీలో విశేష సేవలందించారు తెలియజేశారు. అటువంటి నాయకుడు, అప్పుడు నేడు మనమధ్య లేకపోవడం బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటుగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోనిబ్బరంగా ఉండాలని వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తాను అండగా ఉండి ఆదుకుంటాననీ మడత వెంకట్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మడత అనుచరులు, ఏక్తా హౌస్ సభ్యులు మున్నా తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) – బోనాలు పండుగ సందర్భంగా సోమవారం ప్రభుత్వ సెలవు ఉన్నందున ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐడిఓసి కార్యాలయానికి రావద్దని సూచించారు.

# జిల్లా బాక్సింగ్ సెలెక్షన్లలో బంగారు పతకాలు సాధించిన గూడెం విద్యార్థులు



కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ సెలెక్షన్లలో భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బాక్సింగ్ అసోసియేషన్ విద్యార్థులు ఏడు బంగారు పతకాలు సాధించారు. పత కాలు సాధించిన వారిలో ఆర్ గణేష్ ( 33, 35 కేజీల విభాగం), అర్జున్ అలీ (43, 46 కేజీల విభాగం), కే జస్విత్ రావు (46, 49 కేజీల విభాగం ), సాయికిరణ్ (49, 52 కేజీల ), కె అరుణ్ కృష్ణ (55, 58 కేజీలు విభాగం), మదన్ (62, 64 కేజీల విభాగం), కే సోహిత్ చంద్ర (70 ప్లస్ కేజీ విభాగంలో) బంగారు పతకాలు సాధించారు. ఈ క్రీడాకారులని భద్రాద్రి కొత్తగూడెం డిస్టిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోరం కనకయ్య(ఎమ్మెల్యే ఇల్లందు) సెక్రటరీ మట్టపర్తి రమేష్, కోచ్ ఆర్ శ్రీనివాస్ మరియు డివైఎస్ఓ పరందమ్మ రెడ్డి అభినందించారు. ఈ క్రీడాకారులందరూ ఈ నెల 25, 26, 27 తేదీల్లో షేక్ పేట్ లో జరిగే స్టేట్ బాక్సింగ్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు.

# విజయవంతమైన పిఎస్ఆర్ చారిటబుల్ ఉచిత వైద్య శిబిరం

### 800 మంది రోగులను పరీక్షించి మందులు అందజేసిన వైద్య సిబ్బంది





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ మెయిన్ రోడ్ హైస్కూల్లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.లాలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్యాంప్ కి అనూహ్య స్పందన లభించడంతో నిర్వాహకులు ఆనందపడ్డారు. ఇల్లందు మండల పరిసర గ్రామాలు ప్రజలు ఈ ఉచిత శిబిరానికి వచ్చి డాక్టర్లతో పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్లోని 6 వైద్య విభాగాలు పాల్గొనడం జరిగింది. కిమ్స్ హాస్పిటల్ 9 సంవత్సరాల స్థాపనలో భాగంగా పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిందని, పలు జిల్లాల ప్రజల ఆదరణ అభిమానం పొందిన ఏకైక హాస్పిటల్ కిమ్స్ హాస్పిటల్ ఖమ్మం ఈ ఉచిత వైద్య శిబిరం పలు అనారోగ్య సమస్యలు ప్రజలను గుర్తించి వారికి ఉచితంగా చూసి ఉచిత పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందనీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇల్లందు డి.ఎస్.పి చంద్రభాను మాట్లాడుతూ ఈ ఉచిత శిబిరం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసే బదులు ఇక్కడకు వస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని, ఒంట్లో ఏదైనా సమస్య ఉంటే వెంటనే బహిర్గతమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ భీమిరెడ్డి బాబు రెడ్డికి ఇల్లందు పట్టణ ప్రజలు అభినందనలు తెలియజేశారు. ట్రస్టు ద్వారా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించినందుకు హాస్పటల్ యాజమాన్యానికి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ ఉచిత, వైద్య శిబిరంలో ఈసీజీ, టుడిఎకో, షుగర్, బిపి పరీక్షలు చేసి ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందాటి రవి రెడ్డి, మందార మధు, కాకర్లమూడి అనిల్, ఉపేందర్, డాక్టర్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శిగా వాసిరెడ్డి మురళి



చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్)– భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శిగా వాసిరెడ్డి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన చుంచుపల్లి మండల మహాసభ సందర్భంగా ఈ ఎన్నిక చోటుచేసుకుంది. ఆయనతోపాటు సంయుక్త కార్యదర్శిగా గనిగాళ్ల వీరస్వామి, సహాయ కార్యదర్శిగా పోలమూరి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని శాఖల వారీగా ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించడంతోపాటు నెలకొన్న సమస్యలను జిల్లా పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్టాన నిర్ణయం మేరకు ముందుకు సాగుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నిక

### నూతన కేంద్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గోళ్ల రమేష్, భూక్య కృష్ణమూర్తి



ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్)– భూపాలపల్లి ఏరియాలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన కేంద్ర కమిటీని ఎన్నుకున్నారు. సుమారు 200 మంది పైగా సింగరేణి గిరిజన ఉద్యోగులు వివిధ ఏరియాల నుంచి వచ్చి సంఘం జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని నూతన కేంద్ర కమిటీని ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా గోళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా భూక్య కృష్ణమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారిగా భూపాలపల్లి ఏరియా లైజన్ ఆఫీసర్ కల్తి రమేష్ వ్యవహరించారు. వీరితో పాటుగా వర్కింగ్ ప్రెసిడెంట్గా సాయిపవన్ కొత్తగూడెం ఏరియా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా వాంకుడోత్ శివ, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా బొర్రా రాంబాబు, భూపాలపల్లి ఏరియా, ఉపాధ్యక్షులుగా ఇస్లావత్ దిలీప్ కుమార్, శ్రీరాంపూర్ ఏరియా, అంబి రాజు, ఆర్జీ 1 ఏరియా, బాలు నాయక్ కొత్తగూడెం ఏరియా, కరుణాకర్ భూపాలపల్లి ఏరియా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నాగేశ్వర నాయక్ మణుగూరు ఏరియా, బి భీమా ఆర్ జి 1 ఏరియా, బానోత్ తిరుపతి మందమర్రి ఏరియా, జాయింట్ సెక్రటరీలుగా ఇరుప కృష్ణ కొత్తగూడెం ఏరియా, బానోత్ చంద్రశేఖర్ ఆర్జీ2 ఏరియా, కిరణ్, ఆర్జీ1 ఏరియా, జరుపుల ప్రేమ్ లాల్ , మందమర్రి ఏరియా, ట్రెజరర్ గా ప్రశాంత్ భూపాలపల్లి ఏరియా, జాయింట్ ట్రెజరర్ గా ఏ చంద్రయ్య లు ఎన్నికయ్యారు. అయితే వీరు ఈ పదవుల్లో 3 సంవత్సరాలు కొనసాగుతారనీ, ఈ కమిటీ సింగరేణి లోని గిరిజన ఉద్యోగులకు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కుల సాధనకై పాటు పడతారని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల రమేష్ తెలిపారు.





# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అభివృద్ధి మాటున ఇసుక దోపిడి

**ఇష్టారాజ్యంగా ఇసుక తోలకాలు చేపడితే యాక్షన్ తీసుకుంటాం**

**తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్**



**అల్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – అభివృద్ధి మాటున ఇష్ట రాజ్యాంగ మండలంలో ఇసుక తోలకాలు నిర్వహిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఆదివారం ఇల్లందుకు ఇసుక ట్రాక్టర్లు తోలకాలు నిర్వహించారు. ఒక ట్రాక్టర్ కూపనులో వేరే నెంబర్ ఉండి ట్రాక్టర్ కు వేరే నెంబర్ ఉండడంతో సీజ్ చేసి తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. అభివృద్ధి ఏమో కానీ వాగులలో ఇసుక తోలకాలు నిర్వహించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి రాను రాను నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది. ఈ విధంగా ఇసుక ర్యాంపులు నడపడం వల్ల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక కనుమరుగు అయ్యే అవకాశం ఉందని, పలువురు వాపోతున్నారు. మండలంలో చిన్న చిన్న గృహ నిర్మాణాలకు తదితర అంశాలకు ఇసుక అవసరం కానీ వేరే ప్రాంతాల నుండి ఇసుక తోలకాలు ఇష్టారాజ్యంగా చేయడం పట్ల తీవ్ర అభ్యంతరాలు మండలంలో ఏర్పడుతున్నాయి. తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ను సూర్య వివరణ కోరగా ఇందిరమ్మ ఇల్లు పర్మిషన్ తో 10 కూపనులు ఇచ్చామని దాంట్లో భాగంగా ఒక ట్రాక్టర్ నెంబర్ వేరే ఉండి కూపన్ లో వేరే విధంగా ఉందని కార్యాలయానికి ట్రాక్టర్ ని తరలించమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇల్లీగలుగా ఎటువంటి కూపన్లు లేకుండా ఇసుక తోలకాలు నడిపితే వారి పైన యాక్షన్ తీసుకుంటామని అన్నారు.

# పోలంపల్లిలో సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహణ



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**– ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ఆదేశానుసారం పోలంపల్లి గ్రామ పంచాయతీలో సింగరేణి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరంనిర్వహించారు. ఈ సందర్భంగా పోలంపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి వి.రవికుమార్, మాజీ సర్పంచ్ దారావత్ భద్రు, యూత్ నాయకులూ జర్పుల ధోని అబ్యర్ధన మేరకు గ్రామంలో వివిధ సమస్యలతోబాధపడేవారికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డా.జివి.నరసింహారావు, స్టాఫ్ నర్స్ బి.కవిత, సలీం, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నేత బాబురావు మృతి



**ఘన నివాళు లర్పించిన 19వార్డు మాజీ కౌన్సిలర్ బానోత్ సరోజా-రాంజీ దంపతులు**



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)** – ఇల్లందు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆర్.బాబురావు అనారోగ్యరీత్యా 19వ వార్డు ఎల్బీఎస్ నగర్లోని వారి నివాసంలో మృతి చెందారు. మరణవార్త విషయం తెలుసుకున్న 19వ వార్డు మాజీ కౌన్సిలర్ బానోత్ సరోజ, రాంజీ దంపతులు ఆదివారం ఉదయం వారి నివాసానికి వెళ్లి బాబురావు పార్థివదేహానికి పూలమాల వేసి కాంగ్రెస్ పార్టీజెండా కప్పి ఘననివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా బాబురావు పట్టణ ప్రజలకు సుపరిచితులని మృదుస్వభావిగా పేరున్న ఆయన నేడు లేకపోవడం బాధాకరమని ఆయన లేనిలోటు పట్టణ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని, వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు మాజీ కౌన్సిలర్ బానోత్ సరోజా, రాంజీ దంపతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదులు, సైదమ్మ, ముఫీద్, మంగళ్, అంజిసింగ్, 19వ వార్డుప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమనిధి చెక్కు పంపిణి





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)** – ఏహెచ్ఎస్ బొజ్జాయిగూడెం ఆశ్రమ పాఠశాలలో సీఆర్టీగా పనిచేసి ఇటీవలే మరణించిన బానోతు మంగీలాల్ కుటుంబానికి టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధిగా రూ 6 లక్షల విరాళం చెక్కును టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి, రాష్ట్ర ఎఫ్డబ్ల్యూఎఫ్ కార్యదర్శి నాగమల్లేశ్వరరావుల చేతుల మీదుగా బానోత్ మంగీలాల్ కుటుంబానికి ఆదివారం అందజేసారు. ఈ సందర్భంగా ఇల్లందు మండల అధ్యక్షులు రాంబాబు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చావా రవి, ఎ.రాంబాబులు మాట్లాడుతూ ఒక్కరి కోసం అందరం అందరి కోసం ప్రతిఒక్కరం అనే సహకార స్ఫూర్తితో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రతిష్టాత్మకంగా కుటుంబ సంక్షేమ నిధిని ప్రారంభించడం జరిగిందన్నారు. టీఎస్ యుటిఎఫ్ అంటే ఒక కుటుంబమని సంఘంలో ఉన్న కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించడానికి ఈపథకాన్ని ప్రవేశపెట్టబడిందనీ ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందనీ తెలియజేశారు. ఈ ఆరు లక్షల రూపాయలు పెద్దసహాయం కాదని కానీ అత్యవసర అవసరాల కోసం ఉపయోగపడుతుందని 10,15 సంవత్సరాలు నుండి పనిచేసే సీఆర్టీలు సీఆర్టీ లాగానే మిగిలిపోయారని వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు చనిపోతే రూ 10లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఇవన్నీ సాధించుకోవాలంటే పోరాటమే మార్గమని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో పండిట్ పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలనీ 317 జీవోతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఉపాధ్యాయ సమస్యలపై మూడుదశల పోరాట కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమాలను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రాజు, మండల విద్యాధికారి ఉమాశంకర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురళీమోహన్, వెంకటేశ్వర్లు, రాష్ట్రకమిటీ సభ్యులు కిషోర్సింగ్, జిల్లా ఎఫ్డబ్ల్యూఎఫ్ కన్వీనర్ దాసు, జిల్లా కార్యదర్శులు తావుర్యా, జయరాజు, ఎస్కే పాషా, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శేషగిరిరావు, కృష్ణవేణి, కోశాధికారి అన్నపూర్ణ, ఎఫ్డబ్ల్యూఎఫ్ సభ్యులు రమేష్, టేకులపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాన్సింగ్, హరికుమార్, గుండాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలస్వామి, రూప్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండని తవ్వి ఎలుకను పట్టినట్టు ఉంది ఖమ్మం జిల్లా ఎసిబి తనిఖీలు

**టీడీపీ నాయకుల ఆరోపణ**




**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)** – పాల్వంచ మున్సిపాలిటీలో చిరు ఉద్యోగులు సాధారణ ఉద్యోగులు అందరి ఫోన్లు, జేబులు వెతికి ఏ రకంగా రూ 40 వేలు అధికంగా ఉన్నాయని ఏసీబీ వారు చెప్పారని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులూ మాట్లాడుతూ పాల్వంచ రెవెన్యూ కార్యాలయంలో సమ్మిరెడ్డి దగ్గర నుంచి ఎమ్మార్వో ఆఫీస్లో వందల ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ భూములు వందల ఎకరాలు మాజీ ప్రజా ప్రతినిధి దగ్గర నుండి ఇప్పటివరకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల కాబంధహస్తాలలో రికార్డులు తారుమారు కాలేదా అని ప్రశ్నించారు. అలాంటి ఆఫీసులలో తనిఖీలు చేస్తే కుంభకోణాలు బయటపడతాయి, గతంలో పాల్వంచ కమిషనర్ గా పని చేసిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోట్ల రూపాయల హరితహారం పేరుమీద నిధులు దుర్వినియోగం అయినట్లు తాము గతంలో కూడా ఆరోపణ చేశామని గుర్తు చేసారు. అప్పుడు లేని తనిఖీలు ఇప్పుడు నిరాధారమైనటువంటి ఫిర్యాదులతోటి చిరుద్యోగులను ఇబ్బంది పెట్టటమేనని దీన్ని తమ తెలుగుదేశం పార్టీ తరపున కూడా ఖండిస్తున్నామన్నారు. పాల్వంచ ప్రధాన రహదారులలో పూర్తిగా రహదారులు ఆక్రమణకు గురై విచ్చలవిడితనంగా ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తూ ఆక్రమించుకొని వ్యాపార లావాదేవీలు జరుపుతున్నారని దీనికి టిపిఓ బాధ్యత వహించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కూడా చూడాలని తెలుగుదేశం పార్టీ తరపున కోరుతున్నామన్నారు. తడి, పొడి చెత్త అని రూ కోటిన్నర, చుట్టూ కాంపౌండ్ వాలని చెప్పి రూ 60 లక్షలు, ఇంటర్నల్ రోడ్లన్నీ కోటి రూపాయలు కమిషనర్ శ్రీకాంత్ మాజీ ప్రజాప్రతినిధి ఉన్న సమయంలో పాల్వంచలో కోట్ల రూపాయల డబ్బు దుర్వినియోగమైనాయని వాటి మీద ఎంక్వయిరీ చేయాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేసారు. ఈ పత్రికా సమావేశంలో కనగాల అనంత రాములు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, మైనేని బాబు మండల పార్టీ అధ్యక్షుడు సొసైటీ డైరెక్టర్ పాల్వంచ, జరబణ సీతారాం బాబు సొసైటీ డైరెక్టర్ పాల్వంచ, సుధాకర్ సొసైటీ డైరెక్టర్, బత్తిని దుర్గారావు గౌడ్, రేగళ్ల శ్రీను, చంద్ర రవి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు దొంగతనం

**భారీగా బంగారం అపహరణ**



**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)**– మండలపరిధిలో మల్లెలమడుగు గ్రామానికి చెందిన కొండా తిరుపతయ్య ఇంటిలో ఆదివారం మధ్యాహ్నం ఇంటిలో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలో ప్రవేశించి బీరువాలో ఉన్నటువంటి సుమారు 20 తులాల వివిధ రకాల వస్తువులు బ్రాస్లెట్, రింగ్స్, దొంగిలించారు. బాధుల ఫిర్యాదు మేరకు అశ్వాపురం సిఐ గూడా అశోక్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# మాస్ లైన్ నాయకులు మగ్త్య సంతాప సభ




**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)**– అమర్‌సింగ్ తండా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గ్రామ సీనియర్ నాయకులు బాదావత్ మాగిత్య ఈనెల10 న అనారోగ్యంతో మరణించారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొమరారం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో బుర్ర రాఘవులు అధ్యక్షతన బాదవుత మగీత్య సంతాప జరిగింది.ఈ సంతాప సభకు సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణఅక్క, జిల్లా నాయకులు కామ్రేడ్ బోస్ ,డివిజన్ నాయకులు మాజీ ఎంపీటీసీ అజ్మీర బిచ్చన్న హాజరై మాట్లాడుతూ మగిత్య పార్టీ కోసం గ్రామస్థాయిలో ఎన్నో మంచి పనులు చేశాడని ఆయన మరణం ఈ ప్రాంతానికి తీరని వారన్నారు. పార్టీ పిలుపులను తూచా తప్పకుండా అమలు చేశాడని కొనియాడారు.ఈ ప్రాంతంలో పోడు భూములు కొట్టించే విషయంలో ముందుండి పోడు భూములు కొట్టిచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు సావిత్రి అక్క కూర ముత్తక్క, గాంధీ , శాంతారావు మోడెం రాంబాబు చందావత్ బుర్ర లక్ష్మయ్య చందావత్ బాలు తులశ్య ధర్మన్న అజ్మీర వీరు భూక్య పాష కుంజ సమ్మయ్య కోడి కృష్ణ తేలే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యం... జీ వి ఆర్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించటమే ప్రధాన లక్ష్యమని శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వరరావు అన్నారు. మండలం లోని చిన్నగోపతి గ్రామంలో శ్రీ రక్షా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహాయంతో మెగా హెల్త్ క్యాంపును బుర్రి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు బుంగ.కృప, శ్రీరక్ష హాస్పిటల్ వైద్య బృందం శిబిరానికి హాజరైన గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వపి ంచారు. దగ్గు జలుబు, బిపి షుగర్ సంబంధించిన వారికి రోగ పరీక్షల్లో నిర్ధారణమైన అనంతరం వారికి మందులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుంగ కృప జనరల్ మెడిసిన్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి చిన్న అనారోగ్య సమస్యలు వచ్చిన డాక్టర్లను వెంటనే సంప్రదిస్తూ పరీక్షలు నిర్వహించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రస్తుతం చెప్తా వర్షాకాల సీజన్ కాబట్టి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గిన్నెలు కొబ్బరి బొండాల సంబంచిన కాళీ బొండాలలో నీళ్లు నిలవ లేకుండా , ఇంటిముందు మురికి కాలువలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల కుట్టడం వల్ల డెంగ్యూ మలేరియా లాంటి జ్వరాలు వస్తాయని దోమలసంతతి పెరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఖమ్మంలో ఉన్న తమ ఆస్పటల్ వద్ద గ్రామాల నుండి వచ్చే వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి నాణ్యమైన



వైద్యం అందిస్తున్నామని, మెరుగైన వైద్యం అవసరం ఉన్నప్పుడు తక్కువ ఖర్చుకే వైద్యం అందిస్తామని తప్ప కుండా గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆమె తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పొట్లపల్లి జీడయ్య, మాజీ ఎంపీటీసీ బూర ప్రసాదరావు, సామాజిక సేవ కార్యకర్త దునుకు వేలాద్రి ,కోయిన్నీ శంకర్ రావు హాస్పిటల్స్ సిబ్బంది పోలగాని కరుణాకర్, శ్రీకాంత్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# (సింగరేణి నుంచి)ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 20)సింగరేణి మండలం ఖమ్మం జిల్లాలో ఐటిడిఏ లేక గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందటం లేదని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య,జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణలు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మండలం మాణిక్యారం లో సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఏన్కూరు కేంద్రంగా ఖమ్మం జిల్లాలో ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి బాటలు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏళ్ల తరబడి సేద్యం చేస్తున్న పోడుకు ప్రభుత్వం హక్కులు కల్పించకపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు .ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు పోడు సాగు చేస్తున్న వారందరికీ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కులు లేక పోడు దారులకు,ఫారెస్ట్ అధికారులకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని,వాటిని నివారించాలని కోరారు. మాణిక్యారం- ఎర్రబోడు ప్రాంతంలో పోడు దారులపై పెట్టిన కేసులు ఎత్తి వేయ్యాలని, అటవీశాఖ అధికారుల హామీ ఇచ్చినట్లు ప్లాంటేషన్ పోడుకు ప్రత్యామ్నాయ పోడు ను చూపటం ద్వారా వివాదానికి తెరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కరపటి సీతారాములు కిన్నెర రామచంద్రయ్య, బండ్ల జోగయ్య,ఎల్లెబోయిన రాఘవులు, ఎరిపోతు భద్రయ్య,కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య, కుర్సం శీను,కల్తి భద్రయ్య, కరపటి సీతమ్మ,చరప వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉదయం 9 గంటల నుంచి విద్యుత్ సరఫరా బంద్

**వైరా టౌన్ (సూర్య న్యూస్):-జూలై 20**

వైరా సబ్ స్టేషన్ పరిధిలో స్థానిక మున్సిపాలిటీలో విద్యుత్తు లైన్ల మరమ్మత్తుల కారణంగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పి. సుందర్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు చెరువు బజార్,ఎఫ్సీ కాలనీ,రింగ్ రోడ్డు మసీదు రోడ్,మాటూరు పేట, ఎస్వీఎస్ గార్డెన్, సత్రం బజార్, వాసవి థియేటర్,గాంధీ చౌక్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. గృహ, వాణిజ్య,ఇతర విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

# కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభిస్తున్న సి డి ఏ చైర్మన్ రెవరెండ్ పి. ఏనోస్ కుమార్

### -మహిళల స్వయం ఉపాధే ఎనోష్ ప్రధాన లక్ష్యం

### -సి డి ఎ చైర్మన్ పి ఏనోశ్ కుమార్




**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 20 :**

నిరుపేద మహిళలు స్వయం ఉపాధి పొంది ఆత్మగౌరవంతో జీవిస్తూ వారి పట్ల ప్రోత్సహించడమే సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ప్రధాన లక్ష్యమని ఆ సంస్థ చైర్మన్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఏనోశ్ కుమార్ అన్నారు ఆదివారం యూపీ హెచ్ కాలనీ ఖానాపురంలో ఆయన ఉచిత కుట్టు మిషన్ తర్ఫీదు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందడానికి ఆరు నెలలపాటు వారికి కుట్టు మిషన్ శిక్షణ ను నైపుణ్యం కలిగిన అధ్యాపకులచే ఉచితంగా ఇప్పించి, వారి శిక్షణ పూర్తయిన తర్వాత కుట్టు మిషన్లు కూడా ఉచితంగా అందించి ఆత్మగౌరవంతో ఆర్థిక స్వతంత్రం కలిగి జీవించే లాగా ప్రోత్సహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు, సిబ్బంది, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## -కల్లూరు కు ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమిటో చూపాలి బి ఆర్ ఎస్ పార్టీ

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 20 :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఏర్పడి 20 నెలలు అయినప్పటికీ స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి కల్లూరు కు చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముక్తకంఠంతో ప్రశ్నించారు. అధికారంలోకి రావడానికి వారు ప్రజలకు చేసిన ఆరు వాగ్దానాలలో ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. కల్లూరు లో ఆదివారం సాయంత్రం మాజీ జెడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సీనియర్ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్ట అజయ్ కుమార్, మాట్లాడుతూ మండల కేంద్రమైన కల్లూరు లో మాజీ శాసనసభ్యులుసండ్ర వెంకట వీరయ్య బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టారని పేర్కొన్నారు. కల్లూరులో స్టేడియం, 30 పడకల ప్రభుత్వాసుపత్రిబస్ స్టేషన్, నేటి పారుదల శాఖ ఎస్సీ కార్యాలయం. షాది ఖానా, తోపాటు ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. ప్రస్తుత శాసన సభ్యురాలు కల్లూరు కు చేసిన అభివృద్ధి ఏమిటోప్రజలకు తెలియచెప్పాలని సూచించారు. కల్లూరు లో మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి తాను సీఎం అన్న విషయం మరిచిపోయి అడ్డగోలుగా మాట్లాడారు ఆ విషయం దృష్టిలో పెట్టుకొని కేటీఆర్ ఖండించారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా పై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఎన్నికల సమయంలో 6, పథకాలు, 420 హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి గెలిచారని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. సీతారామ ప్రాజెక్ట్ బి ఆర్ ఎస్ ప్రభుత్వ హ్యంలో నిర్మాణం అయితే కాంగ్రెస్ నాయకులే ఆ ప్రాజెక్టును కట్టినట్టు చెప్పుకోవటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల





నిజ స్వరూపం ప్రజలకు అర్థమైందని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పై విమర్శించినట్లయితే తమ నుండి ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, దేవరపల్లి భాస్కరరావు, నర్వనేని అంజయ్య, సూర్యనారాయణ , పెద్ద బోయిన మల్లేశ్వరరావువల్లభనేని రవి, షరాబు వెంకటేశ్వరరావు, సయ్యద్ రావూఫ్, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు. పలువురు మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వైరా బోడేపూడి వైద్య శిబిరం విజయవంతం

**-121 నెలలుగా వైద్య శిబిరం నిర్వహణ**
**-వర్షాకాలంలో బీపీ, షుగర్ పేషెంట్లు జాగ్రత్తగా ఉండాలి**
**-డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ రాకుండా జాగ్రత్తగా ఉండాలి**
**-వైద్య బృందం చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు.**




**వైరా సూర్య మేజర్ న్యూస్:-**
బోడేపూడి కళానిలయం ఆద్వర్యంలో గత పది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెల మూడవ ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం బోడేపూడి వేంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే బోడేపూడి వైద్య శిబిరాన్ని ఆదివారం 121వ నెల విజయవంతంగా నిర్వహించారు. వైరా పట్టణ సిపిఐ(ఎం) పార్టీ బోడేపూడి వైద్య శిబిరం ద్వారా గత 10 సంవత్సరాల నుండి వేలాది మంది పేదలు షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను కేబిూ 100 రూపాయలకే అందిస్తున్నారు. ఆదివారం బోడేపూడి వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. 121 నెలలుగా బోడేపూడి వైద్య శిబిరం డాక్టర్ల బృందం ప్రతి నెలా క్రమం తప్పకుండా హాజరు కావడం, ఉదయం 6 గంటల నుండి వాలంటీర్లు నిబద్ధతతో పని చేయటం వలన బోడేపూడి వైద్య శిబిరం విజయ వంతంగా ముందుకు సాగుతూ వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బా రావు, మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయా మం చేయడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాదు లు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాదులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బీపి, సుగర్, గుండె తదితర అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగర్తగా ఉండాలని తెలిపారు. ప్రతిరోజూ పరిశు భ్రమైన మంచినీరు తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాం బాబు, బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, వాలంటీర్లు గుర్రం రమణారెడ్డి, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, నారికొండ అమరేందర్, హరి వేంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, కంభంపాటి సత్యనారాయణ, పాసంగులపాటి చలపతిరావు, ఐలూరి శ్రీనివాసరెడ్డి, సామినేని నరసింహారావు, గుడిమెట్ల వెంకటేష్, మిట్టపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

---

# సింగరేణి మండలంలో సింగరేణి కాలరీస్ సహకారంతో పోలంపల్లిలో మెడికల్ క్యాంపు...




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూలై 20)మండల పరిధిలోని సింగరేణి ప్రభావిత ప్రాంతం పోలంపల్లి గ్రామపంచాయతీలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఈసం కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఈసం కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత గ్రామమైన పోలం పల్లిలో సింగరేణి సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సంస్థ సహకారంతో ఇప్పటికే అనేక రకాల కార్యక్ర మాలను చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్ర మాలను నిర్వహిం చనున్నట్లు ఆయన తెలిపారు.
అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ పీఎస్ఆర్ యూత్ మండల అధ్యక్షుడు, యువ నాయకుడు జర్పుల ధోనీ నాయక్ ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ధోనినాయక్ ను ఆదర్శంగా తీసుకుని, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సింగరేణి యాజమా న్యానికి, ఏర్పాటు చేయించిన ధోని నాయక్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోల ంపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయ కులు దారావత్ భద్రునాయక్, బ్రిలి యంట్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వ రరావు, డాక్టర్ నరసింహారావు, స్టాఫ్ నర్స్ కవిత, ఫార్మసిస్ట్ సలీం, యువజన నాయ కులు జర్పుల రాజ్ కుమార్, వినోద్, రాజేందర్, వినాయక్, భద్రాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కష్టాల్లోనూ తోడు ఉండేది స్నేహం మాత్రమే మిత్రుడికి చేయూత



**మధిర సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం జిల్లా మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 1987-89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గొప్ప మనసు చాటుకున్నారు. కష్టాల్లో ఉన్న తమ స్నేహితుడికి అండగా నిలిచారు. అనారోగ్యం, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడని తెలుసుకొని అందరూ కలిసి విరాళాలు వసూలు చేశారు. అలా వసూలు చేసిన డబ్బును స్నేహితుడికి అందజేసి స్నేహం విలువను చాటి చెప్పారు. సంతోషంలోనే కాదు.. కష్టాల్లోనూ తోడు ఉండేది స్నేహం మాత్రమే అని నిరూపించారు. తమతో పాటు చదువుకున్న మిత్రుడు ఆర్లప్ప అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని తనకు తాను నిల బడేలా చేయూతనందించారు. తమతో పాటు ఇంటర్ చదువుకున్న అర్లప్ప ప్రస్తుతం అనారోగ్య సమస్యలు తలెత్తడంతో కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న అతని మిత్రులు మాధవరావు, ప్రకాష్, రావూరి రాము, రావిరాల శశి, వెలివేల శ్రీధర్ బ్రహ్మంల తోపాటు ఇతర మిత్రులు స్పందించి తన కాళ్ళ మీద తాను నిలబడేలా తన స్వగ్రామమైన బోనకల్ మండలం పెద్ద బీరవల్లిలో చిల్లర కొట్టు పెట్టుకునేందుకు సుమారు ఒక లక్ష రూపాయల విలువచేసే చిల్లర కొట్టు సరుకులను ఆదివారం ఆనాటి కళాశాల ప్రిన్సిపాల్ కర్నాటి రామ్మోహన్ రావు చేతుల మీదుగా అందించి అతనికి జీవన మార్గం చూపించారు. అర్లప్ప ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని అతనకు సహకరించిన వారందరికీ అల్లప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రామ్మోహన్ రావు అభినందనలు తెలిపారు.

# వైరా పట్టణ టాక్సీ స్టాండ్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాలు సంబరాలు...



**వైరా సూర్య మేజర్ న్యూస్:-**
వైరా పట్టణ టాక్సీ ఓన ర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గార్ల వద్దు లక్ష్మీన రసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా అసోసియేషన్ సంఘ నాయకులు రేచర్ల రామారావు మాట్లాడుతూ ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాల జాతర మహోత్సవాలు జరుపుకోవడం మంచి శుభప్రదం అని అన్నారు లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి అందాలని కోరారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు డ్రైవర్స్ ఓనర్స్ పాల్గొన్నారు

# బోనమెత్తిన బండిపాడు!

**-ఘనంగా బోనాల సంబురాలు**
**-బోనాలతోగ్రామ దేవతకు ముత్యాలమ్మకు బోనాలు.**
**- నేత్రపర్వంగా బోనాలతో ఊరేగింపు.**




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీక అయిన బోనాల వేడుకలు బండి పాడు గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. బోనంను సంప్రదాయకర ంగా తయారు చేసి, బోనాలతో అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారి, డీజే డాన్సులు ఊరేగిం పులతో కనువిందు చేశారు. అనం తరం అమ్మవారికి మొ క్కులు చెల్లించారు ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గుగులోతు వినోద్ కుమార్. జాటోతుప్రసాద్. గుగులో హతిరాం. జరపల సచిన్. గ్రామ పెద్దలు జాటోతు రామ. గుగులోతు మంగ్య. కురసం రవి. వె గినాటి రామారావు. మూతబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టాక్సీ ఓనర్స్,డ్రైవర్స్ ఆధ్వర్యంలో బోనాలు సంబరాలు...



**వైరా టౌన్ (సూర్య న్యూస్):- జూలై 20**
వైరా పట్టణ టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గార్ల వద్దు లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అసోసియేషన్ సంఘ నాయకులు రేచర్ల రామారావు మాట్లాడుతూ ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాల జాతర మహోత్సవాలు జరుపుకోవడం మంచి శుభప్రదమని అన్నారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి అందాలని కోరారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు డ్రైవర్స్ ఓనర్స్ పాల్గొన్నారు.

# అటవీ భూముల ఆక్రమణ, అటవీ అధికారులు, సిబ్బంది పై దాడులకు చట్ట ప్రకారం చర్యలు...

## -జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్

**ఖమ్మం, సూర్య బ్యూరో జూలై- 20**

అటవీ భూముల ఆక్రమణ, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడులను ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఖమ్మం అటవీ డివిజన్, కారేపల్లి ఫారెస్ట్ రేంజ్, తాళ్లగూడెం సెక్షన్, ఊట్కూరు నార్త్ బీట్ చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోని 50 హెక్టార్లకు పైగా అటవీ భూమిలో 2020-21 సంవత్సరంలో అటవీ శాఖచే 59.54 లక్షల వ్యయంతో మొక్కలు నాటించడం జరిగిందని అటవీ అధికారి అన్నారు. ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాలకు చెందిన వ్యక్తులు, ఇట్టి ప్రదేశంలో ఏపుగా పెరిగిన 33848 చెట్లను ధ్వంసం చేసి, 45.30 లక్షల రూపాయల మేర అటవీశాఖ కు నష్టం చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయమై 2022-25 లో 40 మందికి పైగా నిందితులపై 8 పిఓఆర్ కేసులు బుక్ చేయడం జరిగినట్లు తెలిపారు. ఈ నెల 16న అటవీ ఆక్రమణల నిరోధానికి తాళ్లగూడెం మహిళా ఫారెస్ట్ సెక్షన్ అధికారిణి డి. శిల్ప, బీఆర్. పురం ఫారెస్ట్ సెక్షన్ అధికారులు డి. చక్రవర్తి లు చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లోకి వెళ్లగా ఆక్రమణదారులు కారం పొడి కళ్ళలో చల్లుతూ, రాళ్లు రువ్వుతూ, దూషణలు చేస్తూ అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఇట్టి ఘటనలో పాల్గొని, అటవీ అధికారులు, సిబ్బందిపై దాడి చేసిన 16 మంది నిందితులపై ఎఫ్ఐఆర్ నెం. 195/2025 ని నమోదు చేయడం జరిగిందని జిల్లా అటవీ అధికారి తెలిపారు. దీనితో పాటు 2775 మొక్కల ధ్వంసం, రూ. 3,91,275 ల నష్టం కలిగినందున అటవీ నేరం క్రింద పిఓఆర్ 10-7/2020, తేది.



17.7.2025 ను అటవీ శాఖచే నమోదు చేయడం జరిగిందన్నారు. అటవీ అధికారులు, ఆ రోజు సిబ్బంది పై దాడి జరగగా, కొన్ని పత్రికలలో గిరిజనులపై అటవీ అధికారులు దాడి చేసినట్లు ప్రచురించడం పూర్తిగా అవాస్తవమని జిల్లా అటవీ అధికారి అన్నారు. దాడికి గురయ్యిన అధికారి డి. చక్రవర్తి గిరిజన కమ్యూనిటీకి చెందినవారన్నారు. గిరిజనులపై అటవీ శాఖ దాడి చేసిందనే ఇలాంటి నకిలీ వార్తలను సహించేది లేదని జిల్లా అటవీ అధికారి అన్నారు. ఘటనలో పాల్గొన్న వారిలో మహిళలు కొద్ది మంది మాత్రమే ఉన్నట్లు, గిరిజనేతరులే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. అడవులు పర్యావరణ సమతుల్యత కాపాడతాయని, మానవాళికి ఎన్నో విధాలుగా అడవులు ఉపయోగపడతాయని, భూముల ఆక్రమణ చేయడం, అటవీ అధికారులు, సిబ్బంది పై దాడి చేయరాదని, అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా అటవీ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.






# ప్రజా కళలను ఆదరించాలి....

## -పీఎన్ఎం జిల్లా కార్యదర్శి వేముల సదానంద్

## -అట్టహాసంగా రూరల్ మండల మహాసభ...

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ ప్రజా కళలను ఆదరించాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానంద్ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో ప్రజానాట్యమండలి ఖమ్మం రూరల్ మండల మహాసభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కళాకారుడు వడ్లమూడి మల్లయ్య సంఘం పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం శానం వీరబాబు, మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సదానంద్ మాట్లాడుతూ...నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కళారూపాలు,పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రజానాట్యమండలి విశేష కృషి చేస్తుందన్నారు. కళలను ప్రజలు ,ప్రభుత్వం ఆదరించకపోవడంతో కళాకారుల జీవితం దుర్భరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కళలపై ఉన్న ప్రేమతో ఎంతోమంది తమ జీవితాలను కళకే అంకితం చేసినట్లు తెలిపారు. కలుషితమైన సమాజాన్ని తమ ఆట,పాటల ద్వారా మెరుగుపరిచేది కళాకారులేరన్నారు. ప్రజా కళలను బతికించుకోవాల్సిన ఆవశ్యకత ప్రజల పైనే ఉందన్నారు. ఈ సందర్భంగా




17 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీఎన్ఎం ఖమ్మం రూరల్ మండల అధ్యక్ష,కార్యదర్శులుగా గుదిమళ్ళ గ్రామానికి చెందిన శానం వీరబాబు,తెల్దారుపల్లి గ్రామానికి చెందిన దోనోజు పాపచారిని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ,కవి,రచయిత లెనిన్ శ్రీనివాస్,ప్రజా కళాకారుడు జిన్నేక లక్ష్మణ్,పీఎన్ఎం నాయకులు కాల్వ కోటేశ్వరరావు,గాదె వెంకటేశ్వర్లు,డేగల వెంకటేశ్వర్లు,దండగుల రాంబాబు,తమ్మనబోయిన అనసూర్య,ఏపూరి లింగయ్య,వ్యకాస నాయకులు పొన్నెకంటి సంగయ్య, నంద్ర ప్రసాద్,రైతు సంఘం నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,కేవీపీఎస్ మండల కార్యదర్శి పీ.వెంకట్రావు,సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో 'బోనమెత్తిన' మహిళలు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల వేడుకలు ఆదివారం బోనకల్ గ్రామంలో నేత్రపర్వంగా హోరెత్తాయి. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని మహిళలు, యువతులు సాంప్రదాయ వస్త్రాలు ధరించే డబ్బు చప్పుల మధ్య బోనాలతో ఊరేగింపుగా నవదుర్గ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. భక్తిశ్రద్ధలతో నవదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పెద్ద ఎత్తున బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయం వద్ద సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ట్రస్ట్, ఆలయ కమిటీ నిర్వాహకులు సూర్యదేవర మోహన్ రావు, చావా వెంకటేశ్వరరావు, పోటు వెంకటేశ్వర్లు, చల్లగుండ్ల శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, మహిళా భక్తురాల్లు వేమా లలిత, నిమ్మల సుజాత, చిట్యాల భాగ్యలక్ష్మి, పులికొండ కృష్ణవేణి, కస్తూరి, సారిక, శ్రీదేవి, స్వప్న, రమాదేవి, పద్మ, లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లికి ఘనంగా బోనాలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

బోనం అంటే భోజనం ఆహారం అని అర్థం విస్తారంగా వర్షాలు కురిపించి పంటలు పండేలా కరుణించి, ఇంటిల్లిపాది కడుపు నిండేలా చూడాలని గ్రామదేవతలకు కృతజ్ఞతగా భోజనం పెట్టడమే బోనం. సత్తుపల్లి లో మహిళలు ముత్యాలమ్మ తల్లికి ఘనంగా అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. డప్పువాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు.

గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవత లకు బొడ్రాయికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మున్నూరు కాపు ఉద్యోగులకు

# సరైన పోస్టింగ్ లు ఇవ్వడం లేదు: ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మున్నూరు కాపు ఉద్యోగులకు సరైన పోస్టింగ్ లు ఇవ్వడం లేదు అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు. తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత సంఘం 3వ వార్షోత్సవ సమావేశం ఆదివారం జరిగింది. సమావేశానికి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కానీ,రెవిన్యూ కానీ ఏ డిపార్ట్మెంట్ అయినా మున్నూరు కాపు లకు సరైన పోస్టింగ్ లు ఇవ్వడం లేదు అని అన్నారు. గతంలో జిల్లాలో రెవిన్యూ లో కలెక్టరు లు గా,పోలీసు శాఖలో ఎస్పీలుగా,విద్యా శాఖలో డి ఇ ఒ లుగా పనిచేసి వారి సేవలు అందించి రాణించారన్నారు. ప్రస్తుతం ప్రాధాన్యత గల పదవుల్లో వారు ఉండకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. గతంకంటే ప్రస్తుతం ఈ వివక్ష ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ప్రతీ ఒక్క కులస్తుడు గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మున్నూరు కాపు కులస్థుల లకు సముచిత స్థానం కల్పించేలా సరైన పోస్టింగ్ లు ఇవ్వాలని,లేని యెడల భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెద్దబోయిన నాగరాజు,సెక్రటరీకర్నాటి సోమయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ రాకం శ్యామ్ బాబు,ట్రెజరర్ దేవిసెట్టి వెంకటేశ్వర్లు,అసోసియేట్ ప్రధాన సలహాదారుకనకం జనార్ధన్ సభ్యులు,అచ్యుత్,రాజోలు శ్రీశైలం,నిమ్మల మురళీ,రంగా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 23న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**-ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేసారు. ఈ నెల 23 వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠ శాలు, జూనియర్ కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర వ్యాప్త బంద్ కు సంబందించిన గోడ పత్రికలను ఆదివారం విడుదల చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవ త్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాల కులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం శోచనీయమని, అందువల్ల ప్రభుత్వ విద్యారంగం కుంటుపడిందన్నారు.విద్యా రంగం వైఫల్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించాలన్నారు.విద్యా శాఖలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఎంఇఓ, డీఈఓ, ఇతర పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ఇంటర్మీడియట్ కళాశాలల్లో దోపిడీని, గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని,పెండింగ్ లో ఉన్న రూ 8వేల కోట్ల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను,బోధనా రుసుములను విడుదల చేయాలన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులను కేటాయించాలని,బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు.విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని,ఎన్నికల హామీల్లోని యూత్ డిక్లరేషన్ ను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ 23న బంద్ నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు పసుపులేటి పవన్, చాపలమడుగు హర్ష వర్ధన్, సమందల సందీప్, జస్వంత్, సూర్య, రుషివరన్, కిరణ్, సాయి కుమార్ తదితరుల పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడపోటీల్లో రాణించాలి

**-రాష్ట్ర బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక**
**-జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-**
విద్యార్థులు విద్యతో పాటు క్రీడా పోటీల్లో కూడా రాణించాలని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్,జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.ఆదివారం పట్టణంలోని ప్రగతి మైదానంలో జరిగిన సబ్ జూనియర్స్ బాలురు,బాలికల బాక్సింగ్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలలో గెలుపొందిన విజేతలకు మెడల్స్,సర్టిఫికెట్స్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సబ్ జూనియర్స్ పోటీలను 15 విభాగాల్లో ఈ నెల 25,26,27వ తేదీల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టును ఎంపిక చేసి జాతీయ సబ్ జూనియర్స్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ జట్టును ఎంపిక చేసినట్టు తెలిపారు. బాలుర విభాగం నుండి ఆర్.గణేష్, ఆర్.ఉదయ్, ఎస్.కె.అసిమ్ ఆలీ,జెస్విత్,వి.సాయి కిరణ్,కె.అరుణ్ కృష్ణ, డి.హేమంత్, కె.మధు, కె.సోహిత్ చంద్ర, బాలికల విభాగంలో ఏ.ప్రవళిక, ఎం.హనిత్య శ్రీ, లోక్షిత, కె.శరణ్య, డి.సుప్రియ,కె.అమృత వర్షిణి, బి.కీర్తన లను ఎంపిక చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాక్సింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ షమీ ఉద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శివసుబ్రమణ్యం, కోచ్ జి.ఈశ్వర్,సహాయ కోచ్ బానోతు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లికి బోనమెత్తిన మహిళలు...

**-ఆలయం వద్ద భక్తుల సందడి..**
**-మొక్కుబడులు తీర్చుకున్న భక్తులు...**







**అన్నపురెడ్డిపల్లి సూర్య( మేజర్ న్యూస్)-**
శ్రీ శ్రీ అంకమ్మ తల్లి, గోపయ్య తిరుపతమ్మ తల్లి, మహాలక్ష్మి అమ్మ వార్ల ఆషాడ బోనాల సం బరాలు హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆలయాల అభివృద్ధి ప్రదాత, శ్రీ భ్రమ రాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పున ర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు, చిన్నా రులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి, డప్పు వాయిద్యాలతో ఊరేగిం పుగా బయలుదేరి బోనాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన కోలాటం, బంజారా డాన్సులు భక్తులను అలరించాయి . మహిళా భక్తులు కుటుంబ సమేతంగా రావడంతో ఆలయం వద్ద సందడి నెలకొంది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ కమిటీ, హరిహర ఫౌండేషన్ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు గత ఐదు సంవత్సరాల నుండి గ్రామంలో శ్రీ శ్రీ అంకమ్మ తల్లి బోనాల సంబరాలు నిర్వహిస్తున్నారని, ఆలయం ప్రాంగణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహించిన గ్రామంలోని పెద్దలు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని తెలిపారు.

## వంగవీడులో ఘనంగా గంగాలమ్మ బోనాల జాతర



**మధిర సూర్య మేజర్ న్యూస్**
ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని, వంగవీడు గ్రామంలో ప్రాచీనంగా కొనసాగుతున్న శ్రీ గంగాలమ్మ తల్లి బోనాల జాతరను ఆదివారం గ్రామ ప్రజల సమష్టి భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ జాతరకు గ్రామ పెద్దలు, నాయకులు, యువ త, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పి ంచారు.అందరూ భాగస్వాములై ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి పల్లకీ ఊరేగించి నృత్యాలు చేస్తూ హారతులతో బోనాలు సమర్పి ంచారు.ఎడతెరిపి లేని వానలు పడాలని, పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గంగాలమ్మ తల్లికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమం అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ జాతరలో గ్రామ పెద్దలు స్త్రీలు పిల్లలు విరివిగా పాల్గొన్నారు.



## ఐలయ్యకు భారత్ భూషణ్ జాతీయ పురస్కారం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండల పరిధిలోని మంగళగూడెం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు ,కవి రచయిత పంజాల ఐలయ్యకు జాతీయ స్థాయి భారత్ విభూషణ్ పురస్కారాన్ని అందించారు. ఆదివారం కరీంనగర్ ఫిలిం భవనంలో శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక శ్రీ గౌతమేశ్వర సాహితి కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథి వైరాగ్యం ప్రభాకర్ రావు, డాక్టర్ గీతారెడ్డి, ప్రముఖ రచయిత గోపాల్ రావు డాక్టర్ దూడ పాక శ్రీధర్ చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు. అవార్డుతో పాటు బంగారు పతకం ప్రశంసా పత్రం లతో ఘనంగా సత్కరించారు. ఐలయ్యకు భారత్ విభూషణ్ పురస్కారం లభించడం పట్ల మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయులు బి .శ్రీనివాస్,పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు అభినందించారు.



## ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాల జాతర



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-**
కొత్తగూడెంలోని బూడిదగడ్డ మహంకాళి అమ్మవారి బోనాల జాతర వైభవంగా నిర్వహించారు. ఆషాఢమాసం చివరి ఆది వారం భక్తులు... మహంకాళి అమ్మ ఎ రికి, పోశమ్మ, మైసమ్మ, దుర్గమ్మ, ముత్యాలమ్మ దేవతలను పూజించి బోనాలు సమర్పిం చారు. ఈ సంద ర్భంగా మహి ళలు బోనాలతో డప్పు వాయి ద్యాలతో పోత రాజుల వేశ ధారణలో ఆలయాలకు చేరుకున్నారు. బూడిదగడ్డ బస్తీలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆలయ ఉపాసకులు నరేంద్రభవానీ స్వామి ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు.ఈ జాతరలో కొత్త గూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎస్ సాబీర్ పాషా పాల్గొని ప్రత్యేక పూజలను చేశారు. ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు నరేంద్ర భవాని స్వామి సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. వర్షాకాలం లో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు, సిరు లతో రైతులు సంక్షేమంగా ఉండాలని కోరుతూ నైవేద్యాలు సమర్పి ంచారు. మొక్కులు చెల్లించుకున్నారు. పెద్ద సంఖ్యలో ఆడపడుచులు అమ్మవారికి బోనం సమర్పించేందుకు బారులు తీరారు.



## దాతృత్వం చాటుకున్న మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ లక్కినేని

-ఎల్లవేళలా భద్రయ్య కుటుంబానికి అండగా ఉంటా

-బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ లక్కినేని భరోసా



**కల్లూరు సూర్య న్యూస్ జూలై 20 :**
పట్టణంలోని పుల్లయ్య బంజరు రోడ్డుకు చెందిన రేసు భద్రయ్య రైతు కూలీ ఇటీవల కాలంలో తీవ్ర అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సంఘటన తో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని మాజీ వార్డు సభ్యులు దార్ల నరసింహారావు ద్వారా సమాచారం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు రేసు భద్రయ్య దశదిన కార్యక్రమం సందర్భంగా వారి కుటుంబాన్ని సందర్శించి భద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అతని కుటుంబ సభ్యులను ఓదార్చి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చి అతని భార్య అలివేలుకు రూ మూడు వేల రూపాయలు నగదు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు డాక్టర్ లక్కినేని రఘుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బంజర నాయకులు కృష్ణ, రాటాలు, బొల్లం శంకర్, నజీర్, మిద్దె సుజాత, బజ్జూరి కుమారి తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ జిల్లా కార్యదర్శిగా దండి సురేష్ సహాయ కార్యదర్శిగా జమ్మల జితేందర్ రెడ్డి ఎన్నిక





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
సిపిఐ సిపిఐ జిల్లా కార్యదర్శిగా దండి సురేష్ సహాయ కార్యదర్శిగా జమ్ముల జితేందర్ రెడ్డి ఎన్నికయ్యారు రెండు రోజులపాటు మదిరలో జరిగిన 23వ మహాసభలు ఆదివారం సాయంత్రం ముగిశాయి మహాసభలలో 91 మందితో కౌన్సిల్ ను 29 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్ ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో సాంప్రదాయ కమ్యూనిస్టు కుటుంభం లో జన్మించారు విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ లో పనిచేసిన సురేష్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న సురేష్ 23వ మహాసభలో కార్యదర్శిగా ఎన్నికయ్యారు సహాయ కార్యదర్శిగా ఎన్నికైన జితేందర్ రెడ్డి చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో జన్మించారు విద్యార్థి యువజన ఉద్యమాలలో పనిచేసిన ఆయన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంలో సుదీర్ఘకాలం జిల్లా రాష్ట్ర బాధ్యతలను నిర్వర్తించారు ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పనిచేస్తున్నారు, వీరిద్దరు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు భాగం హేమంతరావు మహమ్మద్ మౌలానా తదితరులు నూతన నాయకత్వాన్ని అభినందించారు.

# మీతో మీరే పోటీ పడాలి

-సమాజంలో ఉన్నత స్థాయికి చేరేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి, - ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుంది.. దానిని మీరే గుర్తించాలి, - జిల్లా అటవి అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ ,- సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు నోట్ బుక్స్, మందులు, బ్యాగులు పంపిణీ, - అర్బన్ అటవి పార్క్‌లో చిన్నారులతో కలిసి మొక్కలు నాటిన డీ. ఎఫ్.

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పక్కవారితో పోటీ పడకూడదని మీకు మీరే పోటీ పడాలని.. మీలో ఉన్న ప్రతిభను గుర్తించి దానికి అనుగుణంగా సాధన చేయాలని జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ అన్నారు. ఆదివారం ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల అటవీ పార్కులో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు నోట్ పుస్తకాలు, ఫ్యాడ్స్ , మందులు, జ్యూట్ బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు. అంతకుముందు అర్బన్ పార్క్ లో చిన్నారులతో కలిసి వనమహోత్సవంలో డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ చిన్ననాటి నుండి తన తండ్రి తనను ప్రోత్సహించేవాడని, తనలోని ప్రతిభను గుర్తించుకునేందుకు తనలో స్ఫూర్తిని నింపాడని అన్నారు. తన తండ్రిలో ఉన్న పాజిటీవ్ ఆలోచనలే తనను ఈ స్థాయికి చేర్చాయని అన్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రి నెగిటీవ్ ఆలోచనలతో కాకుండా పాజిటీవ్‌గా ఆలోచనలు చేయాలన్నారు. అప్పుడే పిల్లలు ఏ లక్ష్యాన్ని అయినా సాధించగలరని అన్నారు. పిల్లల్లో ఉన్న వ్యాధిని చూడవద్దని, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా వారిని సిద్ధం చేయాలని సూచించారు. సమాజంలో ఐదవ పిల్లర్‌గా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థలాంటి సంస్థలు ఉన్నాయని, ఈ సంస్థ ప్రభుత్వం నుండి వచ్చే సాయం కోసం ఎదురు చూడకుండా పిల్లలకు సాయం చేయడం అభినందనీయమని అన్నారు. అర్బన్ పార్క్ పిల్లల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పార్క్‌లో పిల్లలు సెలవు రోజుల్లో సరదాగా గడపవచ్చని



అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు అటవీ శాఖ అధికారులు అండగా నిలబడడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రక్తదానం చేసి తమ పిల్లల్లో ధైర్యం నింపారని అన్నారు. ఒక రోజు అర్బన్ అటవీ పార్క్‌లో పిల్లలు సరదాగా గడిపేలా అధికారులంతో కలిసి చేసిన ఏర్పాట్లకు కృతజ్ఞతలు తెలిపారు. 50 మంది చిన్నారులకు మమత మేడమ్ ఉచితంగా నోట్‌బుక్స్, ప్యాడ్స్ అందించారని, అటవీ అధికారులు భోజనాలు ఏర్పాటు చేశారని, ఇలా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం ద్వారా చిన్నారులు నిశ్చింతగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో నాగేశ్వరరావు, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, పి.ఉదయ్ భాస్కర్, పి.రవిచందర్, పర్యావరణ అవార్డు గ్రహీత అరుణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వాడకంలో జాగ్రత్తలు పాటించండి

- విద్యుత్ ప్రమాదాలకు గురికావద్దు
- బోనకల్ మండల విద్యుత్ శాఖ అధికారి మనోహర్



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
వర్షాకాలంలో రైతులు, వినియోగదారులు విద్యుత్ వాడకంలో తగు జాగ్రత్తలు పాటించాలని బోనకల్ మండల విద్యుత్ శాఖ అధికారి మనోహర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ రైతులు వ్యవసాయ భూములకు ఏర్పాటు చేసుకున్న మోటార్ పంపుసెట్ల వినియోగనందు పలు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. విద్యుత్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం కలిగినప్పుడు రైతులు వినియోగదారులు విద్యుత్ కు సంబంధించి సొంత పనులు చేయవద్దని, ఎలక్ట్రీషియన్ ను పిలిపించుకొని పనులు చేయించుకోవాలని సూచించారు. పొలాలలో తెగిపడిన కరెంటు వైర్లను తాకవద్దని అలాంటి పరిస్థితి మీకు కనిపించినప్పుడు వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం తెలిపాలని దాని వలన ప్రమాదాలు జరుగకుండా నివారించవచ్చునన్నారు. పశువులను మేతకు తోలుకొని వెళ్ళినప్పుడు పశువుల కాపరులు జాగ్రత్తలు పాటించాలని, ట్రాన్స్ఫార్మర్ ల వద్దకు, కరెంటు స్తంభాల వద్దకు పశువులు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, తీగలు తెగి కిందపడి ఉంటే పశువులను వాటిని తాకకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ సరఫరా అయ్యే వైర్లకు ఎట్టి పరిస్థితల్లోని ఇంటి లోపల బట్టల ఆరవేసుకు నేందుకు దండాలుగా ఉపయోగించవద్దని వాటి వలన విద్యుత్ సరఫరా వల్ల కరెంటు షాక్ గురయ్యే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్లాస్టిక్ వైర్ల వలన బట్టలు ఆరేసేందుకు దండాలుగా ఉపయోగించుకోవాలని విద్యుత్ ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. రైతన్నలు తమ వ్యవసాయ పంటల సాగు అవసరాల నిమిత్తం నాణ్యత ప్రమాణాలు లేని కరెంటు మోటార్లను వాడడం వలన ప్రమాదాలు సంభవిస్తాయని ఏ మరి పాటుతో వాటిని తాకకూడదని తెలిపారు.విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల వద్ద ఫీజులు మార్చడం, రిపేర్ చేయడం, స్విచ్ ఆపరేట్ చేయడం కాలిన తీగలను సరి చేయడం వల్ల అధిక ప్రమాదాలు సంభవిస్తాయని వాటికి దూరంగా ఉండాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే క్షేత్రస్థాయి గల విద్యుత్ సిబ్బంది లైన్మెన్ లైన్ ఇన్స్పెక్టర్ సీనియర్ లైఫ్ ఇన్స్పెక్టర్ సబ్ ఇంజనీర్ సెక్షన్ ఆఫీసర్లను సంప్రదించి వారి సేవలను వినియోగించుకోవాలని అన్నారు. విద్యుత్తు సమస్య ఏర్పడినప్పుడు వినియోగదారుడు టోల్ ఫ్రీ నెంబర్ 1912 ద్వారా సంప్రదించాలని మనోహర్ తెలిపారు.

## ఖమ్మం (సి.పి.ఎం) CPM కొత్తగూడెం డివిజన్ అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

**. ఖమ్మం సూర్య అర్బన్ మేజర్ న్యూస్**
ఖమ్మం అర్బన్ మండలం కొత్తగూడెం 14 ,15 డివిజన్స్ పరిధిలో కామ్రేడ్ ఎర్రబోయిన లింగయ్య గారి భవనంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించటం జరిగింది. ఎర్రబోయిన లింగయ్య ఉపేందర్ ఎర్రబోయిన ఉపేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించే కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ చేపట్టిందని ఈ మెడికల్ క్యాంపు ప్రతినెల నిర్వహిస్తామని డివిజన్లో ఉన్న పేద ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా వాళ్లు తెలియజేసినారు దీన్ని ఉపయోగించుకున్న ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.



# ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్స్ ఈనెల 22న నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కళాశాల ఇన్చార్జ్ స్పెషల్ ఆఫీసర్ బి విజయలక్ష్మి తెలిపారు. గ్రూపుల వారిగా ఖాళీల వివరాలు సిఇసి - 30 ఖాళీలు, ఎంపీహెచ్డబ్ల్యూ - 20 ఖాళీలు ఉన్నాయని 9502135811 వివరాలకు ఈ మొబైల్ నంబర్ను సంప్రదించాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి



### ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి సూచనతో ఐఎన్ టియూసి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ హాజరై మాట్లాడుతూ ఐఎన్టియూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్టియూసి బలోపేతంతో పాటు రెవెన్యూ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల కొత్తగూడెం పర్యటనలో ఇచ్చిన పిలుపుతో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేసి పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శ్రేణులు అంతా కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని కోరారు. అభివృద్ధిలో జిల్లాను పరుగులు పెట్టిస్తున్న పొంగులేటి శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు అండగా ఉంటాడని,రాబోవు స్థానిక ఎలక్షన్‌లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహంకాళి బోనాల జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు





**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) -** కొత్తగూడెం పట్టణంలోని బూడిదగడ్డ బస్తీలో కొలువై ఉన్న మహంకాళి తల్లి బోనాల జాతరలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరికీ కొత్తగూడెం ప్రాంత ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు మంచి మేలు జరగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, ఐ ఎన్ టి యు సి.సింగరేణి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ , మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ ఈడుపుగంటి శ్రీనివాస్ రావు , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి , పెద్దలు బాల ప్రసాద్ పాసి, వాసు ,రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు సంపత్ రాము, నర్సింగ్ ప్రసాద్ పాసి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాఖాంబరిదేవి అలంకరణలో దర్శనమిచ్చిన పెద్దమ్మతల్లి



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ప్రతి సంవత్సరం "ఆషాడమాసం" లో అమ్మవారిని శాఖాంభరిదేవిగా అలంకరించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం అమ్మవారిని పరిసర గ్రామాలకు చెందిన భక్తులు, దాతలు సమర్పించిన వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శాఖాంబరిదేవి రూపంలో అలంకరించారు. అమ్మవారు పూర్తిగా "శ్రీ శాఖాంబరిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారినే కాకుండా దేవాలయమును వివిధ రకాల కూరగాయలు, పండ్లతో, పూల మాలలతో చేసి అలంకరించడం వలన దేవాలయం శోభాయమానంగా కనిపించడం భక్తులు అహ్లాదం చెందారు. ఉదయం నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించారు. ఆదివారం సెలవు దినం సందర్భంగా జిల్లా నలుమూలాల నుండే కాక ఇతర జిల్లాల నుండి అదేవిధంగా భద్రాచలం వెళ్లే భక్తులు కూడా రావడం వలన దేవాలయం కిటకిటలాడినది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు, బోనాలు, వాహనపూజలు చేయించుకుని, తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్ల సాయిబాబా,పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్,చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, సందుపట్ల రమ్య, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్ పర్యవేక్షించారు.

# చదువుతోనే సమాజమార్పు సాధ్యమవుతుంది - బామ్ సెఫ్ శ్రీధర్




**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** చదువుతోనే సమాజ మార్పు సాధ్యమవుతుందని, బామ్ సెఫ్ నేషనల్ క్యాడర్, తెలంగాణ ఇంచార్జ్ నల్ల శ్రీధర్ అన్నారు. ఆదివారం రామవరం లోని ఎస్సిబి నగర్ మోడర్న్ ఇక్రా స్కూల్లో జరిగిన బామ్ సెఫ్ క్యాడర్ క్యాంపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చరిత్ర లో ఏంజరిగింది, జరుగుతుంది, జరగబోతుంది అనే విషయాల పైన అవగాహనను పెంచుకోవాలన్నారు. చరిత్ర, సమాజం ఎడల మిడిమిడి జ్ఞానం చాలా నష్ట దాయకమని తెలిపారు. విద్య లేకపోతే, విజ్ఞానం లేకుండాపోతోంది, విజ్ఞానం లేకపోతే నైతికథ లేకుండా పోతుంది, నైతికత లేకపోతే ఐక్యత లేకుండా పోతుందన్నారు.భారతదేశ సామాజిక ఉద్యమకారులైన వారిని నిత్యం మన నం చేసుకోవాలన్నారు.బిర్సా ముండ ఆధ్వర్యంలో 17వ శతాబ్దంలోనే మాభూమి మాదేనంటూ, స్వాతంత్ర ఉద్యమం నడిపి విముక్తి కోసం పోరాటం చేసిన ఘనత మనకి ఉందన్నారు. కేరళలో నారాయణ గురు ప్రజలందరినీ గుడులకు అనుమతించాలని ఉద్యమించడమే కాకుండా, వందలాది గుడులను నిర్మించి విద్య నేర్పించారని తెలిపారు. 1902లోనే మొదటిసారి 50% రిజర్వేషన్లను అమలు చేసిన సాహు మహారాజ్ ఆదర్శనీయుడన్నారు. మద్రాస్ లో పెరియార్ ఇ.వి.రామసామి నేతృత్వంలోనే అందరికీ సమానత్వాన్ని అమలు చేశారన్నారు. రాష్ట్ర పిత జ్యోతిబా పూలే ఆధ్వర్యంలో 200 సంవత్సరాల క్రితమే బాలికలకు పాఠశాలలు నిర్మించి విద్యను అందించారని వెల్లడించారు.వీరందరికీ ఆదర్శమైన గౌతమ బుద్ధుడు మానవతా విలువలను, మనిషి జీవన విధానాన్ని, నైతిక విలువలను బోధించడమే కాకుండా, ప్రపంచ మొట్టమొదటి సామాజిక విప్లవకారుడుగా పేరుగాంచి అభివృద్ధికర సమాజానికి బాటలు వేశారన్నారు. బుద్ధిజాన్ని ఎల్లలు దాటించిన సామ్రాట్ అశోక అడుగుజాడల్లో నడిచిన డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధున్నీ , రాష్ట్ర పిత పూలేని గురువులుగా ప్రకటించుకొని, ప్రపంచ విద్యావంతుడుగా పేరుగాంచి, అందరికీ సమానత్వాన్ని పంచే రాజ్యాంగాన్ని మనకి అందించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరి ఇంట్లో రాజ్యాంగం ఉండాలని శ్రీధర్ అన్నారు. కాగా క్యాడర్ క్యాంపకు ముందు మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్, మొక్కల ప్రేమికుడు చిరంజీవి ఆఫాన్, సంతోష్ కుమార్లు అతిథులకు మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం క్యాంప్ కు గుర్తుగా బాసిత్ నేతృత్వంలోసుగుణారావు, ఎస్ వెంకటేశ్వర్లు, గోనె శ్రీకాంత్, బాలశౌరి, మల్లెల రామనాథం, కొండ పెద్దన్న, శివ, నబీ సాహెబ్, పర్వీన్, వేంకటముత్యం, కృష్ణయ్య , ఛత్రునా యక్, ప్రసాద్ లు స్కూల్లో మొక్కలను నాటారు.



# సిపిఐ రామవరం శాఖ బ్రాంచ్ కార్యదర్శిగా మర్రి గోపికృష్ణ

### క్రమశిక్షణ గల కమ్యూనిస్టు నాయకునికి దక్కిన రామవరం శాఖ కార్యదర్శి పదవి బాధ్యతలు



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ఎస్ సి బి నగర్ లో శెట్టిబలిజ సంఘ భవనం లో 14,15,16,17,18,19 వార్డుల, ప్రశాంతి నగర్ గ్రామ ,2 ఇంక్లైన్ గ్రామ పంచాయతీల శాఖల పరిధి మహాసభ లో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా ఆధ్వర్యంలో జరిగిన రామవరం శాఖ బ్రాంచ్ కార్యదర్శిగా మర్రి గోపికృష్ణ ఎన్నుకోబడ్డారు. విద్యార్థి దశ నుండి సుదీర్ఘంగా సీపీఐ పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తున్న మర్రి గోపీకృష్ణను రామవరం శాఖ కార్యదర్శి అభ్యర్థిగా గుత్తుల శ్రీనివాస్ ప్రతిపాదించగా శాఖ మహాసభలో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబిర్ పాషా కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వందేండ్ల పూర్తవుతున్న సందర్భంగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తు ప్రజలకు నిస్వార్ధ సేవ చేస్తూ ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు నాయకత్వం లో అనేక ప్రజా పోరాటాలు చేస్తూ నిత్యం పేద ప్రజలకు అండగా నిలబడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఈ సమావేశం లో కార్యవర్గం, కౌన్సిల్ సభ్యులను కూడా ప్రకటించడం జరిగింది.